“నా మిత్రుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నాకు మూడు విషయాల గురించి హితబోధ చేసినారు. ప్రతి నెల మూడు దినములు ఉపవాసములు పాటించమని; రెండు రకాతులు సలాత్ అద్’దుహా ఆచరించమని; రాత్రి నిద్ర పోవడానికి ముందు విత్ర్ సలాహ్ ఆచరించమని.”

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “నా మిత్రుడు ప్రవక్త (సల్లల్లాహు
అలైహి వసల్లం) నాకు మూడు విషయాల గురించి హితబోధ చేసినారు. ప్రతి నెల మూడు దినములు ఉపవాసములు పాటించమని; రెండు రకాతులు సలాత్ అద్’దుహా ఆచరించమని; రాత్రి నిద్ర పోవడానికి ముందు విత్ర్ సలాహ్ ఆచరించమని.” [దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ఈ హదీథులో అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియజేస్తున్నారు: తన ప్రాణమిత్రుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తనకు మూడు విషయాల గురించి హితబోధ చేసినారని, మరియు వాటి పట్ల తనను కట్టడి చేసినారు. మొదటిది: ప్రతి నెల మూడు దినములు ఉపవాసములు పాటించుట, రెండవది: ప్రతి దినమూ రెండు రకాతులు ‘దుహా’ నమాజు ఆచరించుట, మూడవది: నిద్రించుటకు ముందు విత్ర్ నమాజు ఆచరించుట, ఇది రాత్రి మూడవ (చివరి) భాగములో లేవలేమేమో అని భయపడుతున్న వారి కొరకు.

https://sunnah.global/hadeeth/te/show/4538